క్లుప్తంగా

జగనన్న సురక్షలో కళ్లజోళ్లు అందజేత



జగనన్న సురక్షలో నారాయణపురంలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న నాగరాజు

ఉంగుటూరు: ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో కళ్ల పరీక్షించుకున్న వారికి కళ్లజోళ్లు శనివారం నారాయణపురంలో అందజేశారు. ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు, ఉపసర్పంచి మరడ సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ మతుకుమిల్లి శ్రీధర్, పంచాయతీ మెంబరు లోక్ వినోద్ వారాచారి, నాయకులు గోలి రామారావు, తాడిగడప వెంకటేశ్వరరావు, డాక్టరు సంధ్యారాణి, రాధారాణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

జూద క్రీడల నిషేధం



పెదపాడులో స్థానికులతో మాట్లాడుతున్న పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ

పెదపాడు: జూద క్రీడలు నిషేధమని పండుగ సంప్రదాయం పేరుతో కోడిపందేలు, పేకాటలు, గుండాట వంటివి నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. పెదపాడులో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు గ్రామాల్లో విస్తృత దాడులు చేపడుతున్నట్లు చెప్పారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఎంపీ శ్రీధర్‌ను కలిసిన విజయరాజు



గన్నవరంలో ఎంపీ శ్రీధర్‌ను కలిసిన చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కంభం విజయరాజు

దెందులూరు: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కంభం విజయరాజు శనివారం కలిశారు. చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా ఎంపిక చేయడంపై ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి, ప్రజాప్రతినిధులున్నారు. చింతలపూడి జెడ్పీటీసీ నీరజ, లింగపాలెం మండల పార్టీ అధ్యక్షుడు కొఠారు మోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు అన్నపనేని రాజశేఖర్, మల్లిబాబు ఉన్నారు.

పేద విద్యార్థికి సైకిల్ వితరణ



విద్యార్థికి సైకిల్ అందజేస్తున్న జెడ్పీచైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు

పెదపాడు: పేద విద్యార్థి సింగిరెడ్డి బాలుకు జెడ్పీచైర్‌పర్సన్ పద్మశ్రీ దంపతులు సైకిల్‌ను వితరణ చేసారు. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుకుంటున్న విద్యార్థి బాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వీరాభిమాని. బాలుకు సైకిల్ లేదని తెలిసి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు నూతన సైకిల్‌ను శనివారం అందించారు. బీసీ సంఘాల నాయకులు పువ్వుల ఆంజనేయులు, ఏసురాజు, నాగమణి పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో వివాహిత మృతి

పెదవేగి : వరకట్న వేధింపులు తాళలేక ఇద్దరు తోటి కోడల్లు కృష్ణ కెనాల్‌లో దూకేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం పినకడిమి గ్రామానికి చెందిన పాలపాటి సాయిశివ భార్య స్వాతి (33), పాలపాటి శ్రీనివాస్ భార్య రూపాదేవి (36) ఇద్దరూ తోటి కోడళ్లు. అత్త మామలైన కామరాజు, తిరుపతమ్మ, వారి కుమారులు శ్రీనివాస్, సాయిశివ అదనపు కట్నం కోసం వేధించడంతో ఈనెల 12న ఇంట్లో నుంచి వారిద్దరూ బయటకు వెళ్లిపోయారు. దీనిపై కేసు నమోదు చేసి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు శనివారం సాయంత్రం విజయవాడ కృష్ణ కెనాల్‌లో ఒక మహిళ మృతదేహం లభ్యమైందని, ఆమె స్వాతిగా పోలీసులు గుర్తించారు. రూపాదేవి గల్లంతైనట్లు పోలీసులు చెపుతున్నారు. స్వాతికి, ఇద్దరు, రూపాదేవికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా కృషి

- త్వరలో వీరంపాలెంలో వంతెన నిర్మిస్తాం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి
- లక్ష్మీపురంలో అభివృద్ధి పనుల ప్రారంభం



వీరంపాలెంలో రూ.60 లక్షల నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



స్థల దాతలు చోడిశెట్టి కుటుంబాన్ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు

పెదవేగి : పేదవేగి మండలం లక్ష్మీపురంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా గ్రామం దశ దిశ మార్చే విధంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శనివారం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ, వీరంపాలెం నుంచి నాగులదేవునిపాడు వరకు రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. గ్రామానికి విచ్చేసిన నాయకులకు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎంఆర్‌సీ కాలనీలో రూ 44.30 లక్షలతో నాబార్డ్ డీసీసీబీ, సొసైటీ నిధులతో నూతనంగా నిర్మించిన గోడౌన్, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్‌ను వారు ప్రారంభించారు. లక్ష్మీపురం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మన బడి, నాడు - నేడు ఫేజ్-1లో రూ. 21.47 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, పంచాయతీ పరిధిలోని దిబ్బగూడెంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. లక్ష్మీపురంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణానికి స్థలదానం చేసిన చోడిశెట్టి వారి శిలాఫలకానికి ప్రారంభోత్సవం చేసి ఆ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం లక్ష్మీపురంలో అర్హులైన 54 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజాసేవకుడిగా ముందుకు వెళ్లేలా వీరంపాలెం యూత్ కీలకపాత్ర పోషించారన్నారు. గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పూర్తి చేశామని, నేడు రూ.60 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. వచ్చే వారం రోజుల్లో కమ్యునిటీహాలు అనుమతులు ఇచ్చి నెలఖరులో దానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలు పేదవారికీ పెత్తందార్లకి మధ్య జరిగే యుద్ధమని ఆయన అన్నారు. వీరంపాలెంలో పోలవరం కుడి కాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, ఎంపీపీ తాతా రమ్య, ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, ఘంటా ప్రసాదరావు, తహసీల్దార్ ఎస్ నాగరాజు, పెదవేగి సొసైటీ అధ్యక్షుడు పెనుమాక వెంకట సుబ్బారావు, ముందూరు సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, మండల అధ్యక్షుడు జానంపేట బాబు, మండల యూత్ అధ్యక్షుడు చిట్టి బొమ్మ జగదీష్, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి గోపాలకృష్ణయ్య



భీమడోలు సర్పంచ్ దంపతులను సత్కరిస్తున్న గోపాలకృష్ణయ్య కుటుంబ సభ్యులు

భీమడోలు: మాజీ సర్పంచ్, దివంగత మంచెం గోపాలకృష్ణయ్య సేవే లక్ష్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు మాజీ సర్పంచ్ మంచెం గోపాలకృష్ణయ్య విగ్రహావిష్కరణ ప్రథమ వార్షికోత్సవ వేడుక జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి భీమడోలు పంచాయతీ ప్రాంగణం వద్ద నిర్వహించారు. గోపాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విగ్రహ ప్రాంగణం వద్ద విద్యుత్ దీపాలను ఆయన తనయుడు మంచెం రవీంద్ర గణేష్ ప్రారంభించారు. సభకు రిటైర్డ్ అధ్యాపకుడు ఈతకోట సుబ్బారావు అధ్యక్షత వహించారు. సీఐ బీబీ రవికుమార్, సర్పంచ్ పాము సునీత, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ మాట్లాడుతూ గోపాలకృష్ణయ్య సేవలను కొనియాడారు. రవీంద్ర గణేష్, భీమేశ్వరరావు, గాంధీ సర్పంచ్, జెడ్పీటీసీ దంపతులు, రిటైర్డ్ రక్షణ దళ సిబ్బంది, శ్రీమన్మహా గణపతి నిర్వాహకులు, జాతర కమిటి, రైతు కమిటీ పెద్దలను సత్కరించారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



దెందులూరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ గోడ పత్రికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తేరా ఆనంద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా, రాజ్యాంగ నిర్మాతగా బడుగు, బలహీన, గిరిజన వర్గాల ప్రజల భవిష్యత్తు రూపకర్తగా భారత రాజ్యాంగాన్ని రచించి ఎంతో మేలు చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీకి అనుగుణంగా విజయవాడలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించి అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి గౌరవించిన వ్యక్తిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కొనియాడారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ రచనలతో పాటు ప్రతి ఒక్కరి హక్కుల పరిరక్షణ, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం యావత్తు ప్రపంచానికి ఆదర్శనీయమన్నారు. విజయవాడలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఏలూరు డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పీ.విజయ్‌బాబు, జెడ్పీటీసీ సభ్యులు నిట్టా లీలానవకాంతం గంగరాజు, బత్తిన రత్నకుమారి ఏసుబాబు, నియోజకవర్గంలో దళిత సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గోడ పత్రికలను విడుదల చేశారు.

కోడి పందెం బరుల ధ్వంసం



గుండుగొలనులో పూలవీధిలో బరిని ధ్వంసం చేయిస్తున్న సీఐ బీబీ రవికుమార్



పూళ్లలో బరులను అడ్డుకున్న ఎస్సై వై.సుధాకర్

భీమడోలు: సంక్రాంతి పండుగ ముసుగులో కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహించే ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. సంప్రదాయ క్రీడల పేరుతో సంబంధిత నిర్వాహకులు సిద్ధం చేసిన కోడి పందేల బరులను పోలీసులు ధ్వంసం చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎక్కడా కోడి పందేలు, జూదం, గుండాట నిర్వహించకుండా అడ్డుకునేందుకు పోలీసులు, రెవెన్యూ, సచివాలయ యంత్రాంగం గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేసారు. పోలీసుల హెచ్చరికలను పట్టించుకోని నిర్వాహకులు గ్రామాల్లో కోడి పందేలు, జూద ఆటలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. కోడి పందేల నిర్వాహకులపై కేసులు బనాయిస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేసారు. అయినప్పటికీ పలు గ్రామాల్లో బరులు కోసం యంత్రాలతో స్థలాలను చదును చేస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న భీమడోలు సీఐ బీబీ రవి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వై.సుధాకర్, సిబ్బంది శుక్రవారం రాత్రి, శనివారం గుండుగొలను, పూళ్ల, లంక గ్రామాల్లో కోడి పందేల నిర్వహణ స్థలాలను పరిశీలించి వాటిని అడ్డుకున్నారు. బరులను ధ్వంసం చేశారు. కోడి పందేల నిర్వహణకు స్థలాలను లీజుకు ఇచ్చే యాజమానులు, కోళ్లకు కత్తులు కట్టే వ్యక్తులు, పేకాట, కోసాట తదితర జూద క్రీడలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 204 మందిని బైండోవర్ చేశామని ఎస్సై పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సంప్రదాయక ఆటలు ఆడుకోవాలని ఆయన కోరారు.

కోడిపందేల నిర్వహణకు సన్నాహాలు

- గ్రామాల్లో పందెంరాయుళ్ల హడావుడి
- అడ్డుకుంటామంటున్న పోలీసులు



తలపడుతున్న పందెం కోళ్లు



విక్రయానికి సిద్ధంగా పందెం కోళ్లు

పెదవేగి : సంక్రాంతి సంబరాల్లో నిర్వహించే పందేలకు కోడి పుంజులు సిద్ధమయ్యాయి. సంక్రాంతి వేడుకల్లో గ్రామీణులు కోడి పందేలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. సంక్రాంతి వేడుకల్లో కోడిపందేలకు పూర్వం నుంచి ప్రాధాన్యం ఉండడంతో రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి పోలీసులు ప్రేక్షక పాత్ర వహించక తప్పడంలేదు. పందెం కోళ్లను సిద్ధం చేసే పనిలో పందెం రాయుళ్లు ఇప్పటికే నిమగ్నమయ్యారు. ఏటా కోడిపందేల ద్వారా కోట్లాది రూపాయలు చేతులు మారుతాయి. ఈ ఏడాది కూడా భారీగా పందేలు వేయడానికి వివిధ గ్రామాల వారు సిద్ధమవుతున్నారు. పందేలకు బరుల ఏర్పాటుకు బడాబాబులు అనువైన స్థలాలను అన్వేషిస్తున్నారు. పందెం కోడిపుంజు ధర రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు విక్రయిస్తున్నారు.

కోడి పందేలను అడ్డుకుంటాం



నిబంధనలకు విరుద్ధంగా మండలం పరిధిలో కోడిపందేలు జరగనివ్వం. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. అందు కోసం సంక్రాంతి కొద్ది రోజుల ముందు నుంచే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమానాస్పద వ్యక్తులను ముందస్తు చర్యగా బైండోవర్ చేసాం. ఎటువంటి ప్రతికూల పరిస్థితులకు తావివ్వకుండా పండుగను ప్రజలందరూ ఆనందంగా, జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– ఎం లక్ష్మణ్ ఎస్సై, పెదవేగి

గ్రామ అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



బువ్వనపల్లిలో శ్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: పల్లెల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. శనివారం బువ్వనపల్లిలో దాతల రూ.37 లక్షల సహకారంతో అభివృద్ధి చేసిన గ్రామ శ్మశాన వాటిక ప్రారంభోత్సవంలో పాల్గొని ఆమె మాట్లాడారు. దాతల సహకారంతో అభివృద్ధి చేసిన శ్మశాన వాటిక పార్కును తలపిస్తోందన్నారు. అంత్యక్రియల నిర్వహణకు ఆధునిక వసతుల కల్పించడంపై ఎమ్మెల్యే వాసుబాబును, సహకరించిన దాతలను ఆమె అభినందించారు. మానవత సంస్థ సభ్యులు సమకూర్చిన రూ.65 వేల విలువైన ఫ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు, నిడమర్రు, గణపవరం వైఎస్సార్ సీపీ మండల బాధ్యులు పుప్పాల కన్నబాబాబు, చినబాబు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్ వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, సాగిరాజు జానకి రామరాజు ఉన్నారు.

భోగికి ఘనంగా ఏర్పాట్లు



శ్రీరామదండు ఆధ్వర్యంలో భోగికి ఏర్పాట్లు



గ్రామంలో భోగి మంటకు ట్రాక్టర్‌పై కలప తరలిస్తున్న చిన్నారులు

దెందులూరు: భోగి పండుగకు గ్రామగ్రామాన ఏర్పాట్లు పూర్తయ్యాయి. దెందులూరులో శ్రీరామదండు ఆధ్వర్యంలో 9వ వార్డు సెంటరులో భోగి పండుగ నిర్వహణకు శ్రీరామదండు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగు కూడళ్లల్లో విద్యుత్ దీపాలు, నాలుగు కూడళ్ల సెంటరులో భోగి మంటలకు రౌండ్ సర్కిల్ వద్ద మహావిష్ణువు కటౌట్‌ను ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున 4 గంటకు హరిదాసులతో కీర్తనలకు 4.15 గంటలకు భోగి మంట వేస్తామని నాయకులు సుగ్గిశెట్టి నూకరాజు, దెందులూరు గ్రామ కార్యదర్శి వీ.శ్రీనివాస చౌదరి పరిశీలించారు.

పేకాట స్థావరాలపై దాడి

పెదపాడు: వసంతవాడ, వెంకటాపురం, అప్పనవీడులోని పేకాట స్థావరాలపై దాడి చేసి 27 మందిపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వసంతవాడలో పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.5,460, వీరమ్మకుంట శివారు వెంకటాపురంలో పేకాట ఆడుతున్న 8మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3,140, అప్పనవీడులో 9 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10,460 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మొత్తం 27మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదపాడు ఎస్సై తెలిపారు.

వృద్ధులు, పేదలకు మానవత వితరణ



దుద్దేపూడిలో అభాగ్యులకు నిత్యవసరాలు, నూతన వస్త్రాలు అందిస్తున్న మానవత సభ్యులు

భీమడోలు: మానవత సంస్థ ప్రతినిధులు శనివారం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దుద్దేపూడి గ్రామ పంచాయతీ వద్ద మండల స్థాయి మానవత సంస్థ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకర్ అధ్యక్షత వహించారు. పేదలు, వృద్ధులకు దాతలు షేక్ నాగూర్‌బీ, ప్రసన్న, గుల్ల హర్షల్ ఆర్థిక సాయంతో 62 మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు. నాలుగు పేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. కుటుంబాల్లోని ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ నేత పున్నం గోపి నూతన వస్త్రాలను అందించారు. సర్పంచ్ నీలం శ్రీనివాసరావు, ఎంపీటీసీ పాల్నాటి శ్రీను, మండల చైర్మన్ గుల్ల నూకరాజు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకట కృష్ణారావు, పచ్చా వెంకటేశ్వరరావు, మణికంఠ, సభ్యులు యాసా చిట్టియ్య, లింగపల్లి మణికంఠ, డోకల పెద చిన్నారావు, ఎంఎస్ నాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ఉంగుటూరు జట్టు విజేత



వాలీబాల్ ఉంగుటూరు జట్టు విజయం సాధించిన క్రీడాకారులు



బ్యాడ్మింటన్‌లో విజేతలైన గొల్లగూడెం క్రీడాకారులు

ఉంగుటూరు: ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీల్లో ఉంగుటూరు జట్టు విజయం సాధించింది. విజేతగా ఉంగుటూరు జట్టు, ద్వితీయ స్థానంలో నారాయణపురం 2 జట్టు నిలిచింది. వారంరోజులుగా ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. బాదంపూడి, ఉంగుటూరు, నారాయణపురం, కైకరం, హైస్కూలు గ్రౌండ్‌తో పాటు నారాయణపురంలో బాపిరాజు స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించారు. గ్రామాల్లో ఔత్సాహిక క్రీడాకారులు ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఎంఈవో శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రేమాన్విత పర్యవేక్షించారు.

కొల్లేరు ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం



గుడివాకలంక వద్ద కొల్లేరు రిసార్ట్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: ప్రభుత్వ కృషితో కొల్లేరు ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక వద్ద కొల్లేరు రిసార్ట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరుకు పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా లక్షలాది రూపాయలు వెచ్చించి, పక్షుల విడిది కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. ఇదే క్రమంలో పర్యాటలకు విడిది కోసం ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్స్ పునఃప్రారంభమయ్యిందన్నారు. పండుగ వేళ అనేక ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకు కొల్లేరు గ్రామాల ప్రజలను సైతం సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారని వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంచెం మైబాబు, బొద్దాని శ్రీనివాస్‌తో పాటు జయమంగళ రామారావు, ముంగర తిమోతీ, మండల కొండలరావు, బలే బలరామయ్య, రుక్మనంద్ పాల్గొన్నారు.